వికారాబాద్, ఏప్రిల్ 19 : మోమిన్‌పేట మండల పరిధిలోని ఎన్కతల గ్రామ శనైశ్వరస్వామిని శనివారం బీఆర్ఎస్ పార్టీ వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు మెతుకు ఆనంద్ కుటుంబ సమేతంగా దర్శించుకుని సందర్శించి పూజలు చేశారు.

ప్రభుత్వం ప్రతి గింజనూ కొంటుంది

పరిగి మండలం సుల్తాన్‌పూర్‌లో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

పరిగి, ఏప్రిల్ 19: రైతుల వద్ద నుంచి ప్రతి గింజనూ కొనుగోలు చేసే బాధ్యత ప్రభుత్వం తీసుకున్నదని పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి తెలిపారు. శనివారం పరిగి మండలం సుల్తాన్ పూర్‌లో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సన్న వడ్లకు క్వింటాలుకు ప్రభుత్వం రూ.500 బోనస్ ఇస్తుందని తెలిపారు. నియోజకవర్గంలో 3500 ఇండ్లు నిర్మాణం చేస్తున్నామని తెలిపారు. సుల్తాన్‌పూర్ గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీసుకొని 147 ఇండ్లు మంజూరు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పరశురాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు



యాలాల మండలం సంగెం కుర్దులో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

యాలాల్, ఏప్రిల్19: రైతులు కష్టించి పండించిన పంటను దళారుల చేతిలో పెట్టి మోసపోవద్దని ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి అన్నారు. శనివారం యాలాల మండల పరిధిలోని దేవనూరు, విశ్వనాథ్‌పూర్, యాలాల మండల కేంద్రం, సంగెం కుర్దు గ్రామాల్లో వరి కొనుగోలు కేంద్రాలను పీఏసీఎస్ చైర్మన్ సురేందర్ రెడ్డి, తాండూరు మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్‌రోడ్డి, వైస్ చైర్మన్ నర్సిరెడ్డిలతో కలసి ప్రారంభించారు. అంతకు ముందు లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులను ఎంపీడీవో సమావేశ మందిరంలో అందించారు. కార్యక్రమంలో జిల్లా కో ఆప్షన్ మాజీ అధ్యక్షుడు అక్బర్ బాబా, సీనియర్ నాయకులు హనుమంతు ముదిరాజ్, బీమయ్య, అమృతప్ప, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

దెబ్బతిన్న పంటల పరిశీలన

ధారూరు: నాగసముందర్‌లో దోసపంటను పరిశీలిస్తున్న అధికారులు

మర్పల్లి: కొత్లాపూర్‌లో అరటి తోటను పరిశీలిస్తున్న అధికారులు

ధారూరు, ఏప్రిల్ 19: ధారూరు మండల పరిధిలోని నాగసముందర్, అల్లాపూర్, రుద్రారం, గడ్డమీది గంగారం, నర్సాపూర్ తదితర గ్రామాల్లో గత మూడు రోజులుగా కురిసిన గాలివానతో పంటలు దెబ్బతిన్నాయి. దెబ్బతిన్న పంటలను శనివారం వ్యవసాయశాఖ అధికారులు (ఏఈవోలు) సంజీవ్ రాథోడ్, హరిప్రసాద్ పరిశీలించారు. దోస జొన్న పంటలు స్వల్పంగా దెబ్బతిన్నాయి. నాగసముందర్ క్లస్టర్ స్థాయిలో సుమారుగా 25 ఎకరాల వరిపంటకు నష్టం వాటిలిందని అధికారులు అంచనా వేసినట్లు సమాచారం.

మర్పల్లి: మండలంలోని వివిధ గ్రామాల్లో దెబ్బతిన్న పంటలను ఏవో శ్రీకాంత్, మార్కెట్ కమిటీ చైర్మన్ మహేందర్ రెడ్డి శనివారం పరిశీలించారు.. ఈ సందర్భంగా ఏవో మాట్లాడుతూ కొత్లాపూర్, పంచలింగాల్, సిరిపురం తదితర గ్రామాల్లో మొక్కజొన్న, జొన్న, బొప్పాయి, అరటి కూరగాయాల పంటలు 45 ఎకరాలకు పైగా దెబ్బతిన్నాయని తెలిపారు. పంటలు సష్టపోయిన వివరాలను పై అధికారులకు పంపిస్తామన్నారు. కార్యక్రమంలో హార్టికల్చర్ అధికారి అక్షితా రెడ్డి, ఏవో మహేశ్, ఎఫ్ఏవో శ్రీకాంత్, సురేశ్ యాదవ్ పాల్గొన్నారు.

అప్రమత్తతతోనే అగ్నిప్రమాదాల నివారణ

అగ్నిప్రమాదాల నివారణపై అవగాహన కల్పిస్తున్న ఫైర్ ఆఫీసర్ సేవ్యానాయక్

పరిగి, ఏప్రిల్ 19 : అప్రమత్తతతోనే అగ్ని ప్రమాదాలను నివారించవచ్చని పరిగి స్టేషన్ ఫైర్ ఆఫీసర్ సేవ్యానాయక్ సూచించారు. అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా శనివారం పరిగిలోని భవాని థియేటర్, ఇతర షాపింగ్ మాల్‌లో అగ్నిప్రమాదాల నివారణపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అగ్ని ప్రమాదాలు జరిగిన వెంటనే అగ్నిమాపక కేంద్రానికి సమాచారం అందించాలన్నారు. షాపింగ్ మాల్స్‌లో ఎలక్ట్రికల్ సామగ్రి ఐఎస్ఐ మార్కు కలిగిన వాటినే ఉపయోగించాలని చెప్పారు. ఫైర్ అలారం, ఫైర్ స్మోక్ డిటెక్టర్లను అవసరమైన ప్రదేశాల్లో ఏర్పాటు చేయాలని సూచించారు. సెల్లార్లలో ఆటోమేటిక్ స్ప్రింక్లర్స్‌ను ఉపయోగించాలన్నారు. షాపింగ్ మాల్స్, సినిమా థియేటర్లలో మెట్లకు అడ్డుగా ఏ సామగ్రి ఉంచరాదని సూచించారు. కార్యక్రమంలో ఫైర్ స్టేషన్ సిబ్బంది క్రిష్ణారెడ్డి, ఆంజనేయులు, రఘు రాంరెడ్డి, నిరంజన్ పాల్గొన్నారు.

సంచుల్లేక కల్లాల్లోనే ధాన్యం

తిమ్మాయిపల్లిలో కుప్పగా పోసిన వరి ధాన్యాన్ని పరిశీలిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

దోమ, ఏప్రిల్ 19: రైతులకు నష్టం జరుగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ దోమ మండల నాయకులు డిమాండ్ చేశారు. గోనె సంచుల్లేక కల్లాల్లోనే ధాన్యం కుప్పలతో ఇబ్బంది పడుతున్న పలువురు రైతులను శనివారం వారు కలిసి మాట్లాడారు. అనంతరం దోమ మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. గతంలో కేసీఆర్ గ్రామానికో వరి కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేసి ప్రతి రైతు నుంచి ధాన్యాన్ని కొనుగోలు చేయగా.. నేడు కాంగ్రెస్ పాలనలో గోనె సంచులు లేక రైతులు ఇబ్బందులు ఎదుర్కొవడం బాధాకరమన్నారు. కోతలు ప్రారంభమై పదిహేను రోజులు గడుస్తున్నా సరిపడా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయలేదని మండిపడ్డారు. రాజకీయ ముసుగులో రైతులకు నష్టం చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. దొడ్డు రకం ధాన్యానికి కూడా బోనస్ ప్రకటించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి మండల కో-ఆర్డినేటర్ లక్ష్మయ్య ముదిరాజ్, పార్టీ అధ్యక్షుడు గోపాల్‌గౌడ్, మాజీ వైస్ ఎంపీపీ మల్లేశం, సర్పంచ్‌ల సంఘం మాజీ మండలాధ్యక్షుడు రాజిరెడ్డి, పీఏసీఎస్ మాజీ చైర్మన్ ప్రభాకర్‌రెడ్డి, మాజీ కోఆప్షన్ సభ్యుడు సలీం, పార్టీ యువజన విభాగం నాయకులు మచ్చేందర్‌రెడ్డి, శశిధర్‌రెడ్డి, బుగ్గరాములు పాల్గొన్నారు.

ఆస్తి, ప్రాణ నష్టం జరుగకుండా
ముందస్తు చర్యలు తీసుకోవాలి

కలెక్టరేట్ పరిపాలన అధికారిణికి వినతి పత్రం అందజేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

వికారాబాద్, ఏప్రిల్ 19 : భారీ ఈదురు గాలులతో అకాల వర్షాలు కురుస్తుండడంతో చెట్లు విరిగి రోడ్లపై పడి వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడడమే కాకుండా ప్రజలపై పడి గాయాల పాలవుతున్నారని బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు కుమ్మరిపల్లి గోపాల్ ముదిరాజ్ పేర్కొన్నారు. శనివారం కలెక్టరేట్ పరిపాలన అధికారిణికి బీఆర్ఎస్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పురాతనమైన చెట్లు రోడ్ల పక్కన ఉంటే రోడ్డుపైన పడకుండా ఉండేలా వాటిని తొలగించి జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. అదేవిధంగా పట్టణంలో కానీ ఎక్కడైనా ప్రమాదకరంగా విద్యుత్ తీగల దగ్గర చెట్ల కొమ్మలు ఉంటే తొలగించి ప్రమాదాలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని కోరా రు. చిన్న పార్టీ వర్షాలు వచ్చినా విద్యుత్ పోయి ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని .. అలా కాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా వికారాబాద్ నుంచి సదాశివపేట నవాబుపేట్ వెళ్లే రహదారుల్లో రోడ్ల పైన చెట్లు పడి రాకపోకలకు తీవ్ర అంత రాయం ఏర్పడుతుందని వాటిని తొలగించి ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. వికారాబాద్ నుంచి హైదరాబాద్ వెళ్లే మార్గంలో కూడా పాత పురాతనమైన మర్రి చెట్లు మొదలగు వృక్షాలు ఉండడంతో అవి విరిగిపడి ఎంతో మంది ప్రాణాలు కోల్పోతున్నారన్నారు. హైదరాబాద్ వెళ్లే మార్గంలో చేవెళ్ల సమీపంలో ఓ మర్రిచెట్టు విరిగిపడి వికారాబాద్ మండలం నారాయణపూర్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ నర్సింహులు మృతి చెందిన సంఘటన చోటుచేసుకుందన్నారు. కార్యక్రమంలో ఆయనతో పాటు పట్టణ జనరల్ సెక్రెటరీ గాండ్ల మల్లికార్జున్, బీఆర్ఎస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ అశోక్, ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ శ్రీనివాస్, సీనియర్ నాయకులు దేవదాస్, మల్లేశం, బంట్వారం వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాస్, నాయకులు లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

తాండూరు: హమాలీ బస్తీ అంగన్‌వాడీ కేంద్రంలో పోషకాహార వారోత్సవాలు

తాండూరు, ఏప్రిల్ 19: పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని ఐడీసీఎస్ సూపర్ వైజర్ సుశీల అన్నారు. శనివారం తాండూరు పట్టణం ఇంద్రానగర్ హమాలీ బస్తీ అంగన్‌వాడీ కేంద్రంలో పోషకాహార వారోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చిరుధాన్యాలలో ఐరన్, మెగ్నీషియం, ఫాస్పరస్, పోటాషియం వంటి ఖనిజ లవణాలు పుష్కలంగా ఉంటాయన్నారు. పోషక విలువలు కలిగిన చిరుధాన్యాలను ఆహారంగా తీసుకోవడం వల్ల మన పూర్వీకులు నిండునూరేళ్లు ఆరోగ్యంగా జీవనం సాగించారని తెలిపారు. అందుకు గర్భిణులు, బాలింతలు, చిన్నారులు చిరుధాన్యాలను నిత్యం ఆహారంగా తీసుకోవాలని సూచించారు. చిరుధాన్యాల్లో పీచుపదార్థం 15-20 శాతం, ప్రొటీన్లు 7-12 శాతం, కొవ్వులు 2-5 శాతం, పిండిపదార్థాలు 65-75 శాతం, విటమిన్లు, మినరల్స్ ఉంటాయని తెలియజేశారు. చిరుధాన్యాలను ఆహారంగా తీసుకోవడం ద్వారా అనేక వ్యాధులు దూరమవుతాయన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు, గర్భిణులు, బాలింతలు ఉన్నారు.

స్కూటీని ఢీకొట్టి పల్టీలు కొట్టిన టవేరా
మహిళ మృతి, పలువురికి గాయాలు

పరిగి, ఏప్రిల్ 19: టవేరా వాహనం డ్రైవర్ అజాగ్రత్తగా, అతివేగంగా నడుపుతూ ఓ స్కూటీని ఢీకొట్టడంతో పాటు టవేరా పల్టీలు కొడుతూ వెళ్లి మరో బైక్‌ను ఢీకొట్టింది. ఈ సంఘటనలో ఒక మహిళ మృతి చెందగా పలువురికి గాయాలయ్యాయి. వివరాల్లోకి వెళ్తే శనివారం ఉదయం పూడూరు మండలం చెంచుపల్లికి చెందిన తిరుమలయ్య తోపాటు 11 మంది కుటుంబసభ్యులు పిల్లల పుట్టు వెంట్రుకలు తీసేందుకు మహబూబ్‌నగర్ జిల్లా హన్వాడ మండలంలోని గొండ్యాల దగ్గర తిరుమల దేవాల యానికి వెళ్తుండగా పరిగి మున్సిపల్ పరిధిలోని సయ్యద్ మల్కాపూర్ శివారులో పరిగి మండలం సుల్తాన్‌పూర్‌కు చెందిన శ్రీనివాస్, అతడి తల్లి గున్నమ్మలు వెళ్తున్న స్కూ టీని టవేరా వాహనం వేగంగా వెళ్లి ఢీకొట్టడంతోపాటు టవేరా పల్టీలు కొడుతూ మరో బైక్‌ను ఢీకొట్టింది. ఈ సంఘటనలో తీవ్ర గాయాల పాలైన గునమ్మను పరిగి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి ప్రాథమిక చికిత్స అనం తరం వికారాబాద్‌లోని ఓ ఆసుపత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ గునమ్మ మృతి చెందింది. ఈ ఘటనలో టవేరా వాహనంలో ఉన్నటువంటి తిరుమలయ్య, అంజమ్మ, వైష్ణవ్, ప్రవళిక, ఎల్లమ్మ, శివమణి, వెంకటేష్, తిరుమలయ్య, లక్ష్మీ, శిరీష, అంజమ్మ, టవే రా డ్రైవర్ ప్రసాద్‌లకు గాయాలవగా పరిగి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో వారికి చికిత్స నిర్వహించారు. శ్రీనివాస్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

ఊర కుక్కల దాడిలో
15 మేక పిల్లలు మృతి

దోమ, ఏప్రిల్ 19: ఊర కుక్కల దాడిలో 15 మేక పిల్లలు మృతి చెందిన ఘటన దోమ మండల పరిధిలోని మోత్కూర్ గ్రామంలో చోటుచేసుకున్నది. మోత్కూర్ గ్రామానికి చెందిన నిరుపేద రైతు జీడి అంజిలయ్య మేకలను పోషించుకుంటూ జీవనం గడుపుతుండేవాడు. ఎప్పటిలాగే శుక్రవారం మేకలను మేపుకొని సాయంత్రం తన పొలం దగ్గర షెడ్డు లో ఉంచి షెడ్డు మూతకు కంచె జాలీ కట్టి వచ్చాడు. రాత్రి భోజనం ముగిం చుకొని షెడ్డు దగ్గకు వెళ్లి చూడగా అప్పటికే మేక ప్లిల్లలపై ఊర కుక్కలు దాడి చేసి 15 మేక పిల్లలను చంపేశాయి.

అంత్యక్రియలకు ఆర్థిక సాయం

దోమ, ఏప్రిల్ 19: బొంపల్లి గ్రామానికి చెందిన కోళ్ల బీమమ్మ (95) వయోభారంతో శుక్రవారం రాత్రి మృతి చెందింది. విషయాన్ని తెలుసుకున్న గ్రామ యువకులు శనివారం ఆమె కుటుంబ సభ్యులను పరమార్శించి ప్రతి ఇంటి నుంచి రెండు వందల రూపాయలు సేకరించి రూ. 15 వేలు ఆమె అంత్యక్రియలకు అందజేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ రాములు,రామన్న మాదిగ, వెంకటేశ్, శ్రీనివాస్, మల్లేశ్, రాములు, నర్సింహులు ,మహేష్, కృష్ణ,అశోక్,అనంతయ్య, కోళ్ల నర్సింహులు గ్రామస్తులు,యువజన సంఘం సభ్యులు పాల్గొన్నారు.

నిలిచిన విద్యుత్ సరఫరా
ఇబ్బందుల్లో గ్రామాల ప్రజలు

పెద్దేముల్, ఏప్రిల్ 19 : మండల పరిధిలోని తట్టేపల్లి, బండమీదిపల్లి గ్రామాలలో గత రెండు రోజుల కిందట కురిసిన భారీ వర్షానికి విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. తట్టేపల్లి సబ్ స్టేషన్ 11కేవీ మూడు స్తంభాలు విరిగి పడటంతో ఆ గ్రామంలో విద్యుత్ సరఫరా లేదు. విద్యుత్ అధికారులు సమయానికి మరమ్మతులు చేయకపోవడంతో గ్రామంలోని కొందరు యువకులు చందాలు వేసుకొని మాజీ సర్పంచ్ వెంకటయ్య దగ్గర గల డీజేకు ఉపయోగించే జనరేటర్ సాయంతో గ్రామంలో మంచి నీటి సరఫరా అందించారు. అంతే కాకుండా రెండు రోజులుగా విద్యుత్ సరఫరా లేకపోవడంతో సెల్‌ఫోన్‌లలో చార్జింగ్ కూడా లేకపోవడంతో వాటికి ప్రత్యేకమైన బోర్డులు ఏర్పాటు చేసి గ్రామంలోని ప్రజలకు చార్జింగ్ పెట్టుకునే సదుపాయాన్ని కల్పించారు. అంతేకాకుండా బండమీది పల్లి గ్రామంలో కూడా మాజీ ఉప సర్పంచ్ మణెప్ప తన సొంత ఖర్చులతో గ్రామంలోని ఒక మోటర్‌కు జనరేటర్ అమర్చి గ్రామ ప్రజలకు మంచి నీటి దాహార్తిని తీర్చాడు. ఆయన కూడ వినూత్న రీతిలో గ్రామస్థులకు మొబైల్ చార్జింగ్ పెట్టుకోవడానికి సదుపాయం కల్పించాడు. దీంతో పలువురు వారిని అభినందించారు. ప్రజా ప్రభుత్వం అని చెప్పుకునే కాంగ్రెస్ ప్రభుత్వం రెండు రోజులుగా విద్యుత్ సరఫరా లేని గ్రామాల వైపు కన్నెత్తి కూడ చూడక పోవడంతో ప్రజలు కాంగ్రెస్ నాయకులపై ప్రభుత్వంపై దుమ్మెత్తి పోశారు. ప్రజా ప్రభుత్వం అంటే ప్రజలను గాలికి వదిలేయడం కాదు ప్రజలు కష్టాల్లో ఉన్నప్పుడు ఆదుకోవడం అని పలువురు యువకులు కాంగ్రెస్ తీరుపై మండిపడ్డారు.

ఎమ్మెల్సీ అద్దంకి పై ఫిర్యాదు

పరిగి, ఏప్రిల్ 19: ప్రధానమంత్రి నరేంద్ర మోదీపై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్‌పై చర్యలు తీసుకో వాలని కోరుతూ బీజేపీ నాయకులు శనివారం పరిగి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దేశ సార్వభౌ మత్వానికి భంగం కలిగించే విధంగా, ప్రధానిని అవమా నించడం ప్రజలందరికీ అవమానంగా భావిస్తున్నామని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్‌పై చర్యలు తీసుకోవాలని బీజేపీ నాయకులు ఫిర్యాదు చేశారు.

ఈదురు గాలుల వర్షం... నేలపాలైన పంటలు.

బంట్వారం, ఏప్రిల్ 19: కోట్‌పల్లి మండలంలో శనివారం సాయంత్రం ఈదురు గాలులతో కూడిన వర్షం పడింది. సా యంత్రం ఒక్కసారిగా వచ్చిన గాలి దు మారం వల్ల కోట్‌పల్లిలో బోయ బుచ్చమ్మ ఇంటిపై రేకులు ఊడిపోయాయి. అదే విధంగా ఎన్కేపల్లి గ్రామంలోని చాకలి కిష్టయ్య మొక్క జొన్న పంట నేలకొరిగింది.

ధారూరు: ధారూరు మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని మున్నూరు సోమారం, ఎబ్బనూరు, కేరెళ్లి, తదితర గ్రామాల్లో శనివారం సాయంత్రం మోస్తారు వర్షం కురిసింది. మండల పరిధిలోని మున్నూరు సోమారం గ్రామంలో ఈదురు గాలులతో రేకులు గాలికి కొట్టుకొని పోయాయి. పంటలు నేల పాలయ్యాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

వికారాబాద్, ఏప్రిల్ 19 : మోమిన్‌పేట మండల రైతువేదికలో శనివారం కల్యాణలక్ష్మీ, షాదీ ముబారక్ 42 మంది లబ్ధిదారులకు స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ మనోహర్ చక్రవర్తి, మండల నాయకులు పాల్గొన్నారు.

వైభవంగా భద్రేశ్వరస్వామి రథోత్సవం

అన్నదాన కార్యక్రమంలో రాష్ట్ర బీసీ కమిషన్ మాజీ సభ్యుడు శుభప్రద్ పటేల్

తాండూరు, ఏప్రిల్ 19: శ్రీ భావిగి భద్రేశ్వర స్వామి తొమ్మిది రోజుల జాతర మహోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. బ్రహ్మోత్సవాల్లో భాగంగా నిత్యం ఉదయం 5 గంటల నుంచి ఆలయంలో సుప్రభాతం, రుద్రాభిషేకం, బిల్వార్చన, పుష్పార్చన, మధ్యాహ్నం అన్నదానం, సాయంత్రం మంగళహారతి కార్యక్రమాలు ఘనంగా జరుగుతున్నాయి. శనివారం భద్రేశ్వర స్వామి ఉత్సావాల్లో ప్రధాన ఘట్టమైన రథోత్సవం కనుల పండువగా జరిగింది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, మహారాష్ట్ర నుంచి వేలాది సంఖ్యలో భక్తులు రథోత్సవంలో పాల్గొన్నారు. స్వామి వారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. రాత్రి 11 గంటల సమయంలో భద్రేశ్వర దేవస్థానం నుంచి ప్రారంభమైన రథోత్సవం బసవన్న కట్ట వరకు లాగి తిరిగి భద్రేశ్వర దేవాలయం సమీపంలో పెట్టారు. రథోత్సవ సమయంలో భక్తులు తమకోరికలు నెరవేరాలని కోరుకుంటూ పువ్వులు, పండ్లను రథంపైకి విసిరారు. ఉత్సవాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు శాఖ కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టింది. రథోత్సవంలో పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. శ్రీభావిగి భద్రేశ్వర స్వామి రథోత్సవంలో ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి, ప్రభుత్వ చీఫ్‌విప్ మహేందర్‌రెడ్డి, రాష్ట్ర బీసీ కమిషన్ మాజీ సభ్యుడు శుభప్రద్ పటేల్, ఆలయ కమిటీ చైర్మన్ పటేల్ కరణ్‌తో పాటు ఉత్సవ కమిటీ ప్రతినిధులు, తాండూరు పురప్రముఖులు, రాజకీయ పార్టీల నేతలు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

ధారూరు, ఏప్రిల్ 19: ఈ నెల 27న వరంగల్‌లో నిర్వహించనున్న రజతోత్సవ సభను విజయవంతం చేయాలని పులిచింతల మడుగు తండా బీఆర్ఎస్ నాయకులు అన్నారు. శనివారం వారు చలో వరంగల్ వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీఆర్ఎస్ ఆవిర్భవించి 25 ఏండ్లు కావస్తున్న శుభతరణంలో వరంగల్ లో నిర్వహించబోయే సభకు పెద్ద ఎత్తున తరలివచ్చి సభను విజయవంతం చేయాలన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

BRS T-SHIRTS

★వరంగల్ దగ్గర ఎల్కతుర్తిలో జరిగే BRS సభకు మీ నాయకుడి & మీ ఫోటోతో ఉన్న T-SHIRTS మీరు కోరిన విధంగా ప్రింట్ చేసి ఇస్తాము. 7416385350.
NT-325302-All

CHANGE OF NAME

★I, PENDYALA NARESH KUMAR, S/o. Pendyala Panduranga Chary, R/o. 1-14, Brahmanapally, Abdullapurmet (M), Hayathnagar, Ranga Reddy-501 511, T.S. Changed My Name as PENDYALA NARESH CHARY, S/o. Pendyala Panduranga Chary.
NT-331091

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

PUBLIC NOTICE

General Public are hereby informed that my client **Mohammed Arif, S/o. Mohammed Maqbool, aged about 39 years, Occ : Business, R/O H. No 18-8-104/37/A, Pandit Narender Nagar, Eidi Bazaar, Hyderabad, T.G.** has entered into an Agreement of Sale of purchase of house Municipal Bearing No. 8-9-24/58/DN, Constructed on Plot No. 58, admeasuring 152 sq. Yards or equivalent to 127.09 Sq Meters having plinth area of 750 Sft with RCC Roof (Only Slab) and 750 Sft on 1st floor with RCC roof total plinth area 1500 Sft in Sy. No. 97, under ward No. 8, Block No. 9, situated at Datta Nagar, Karmanghat Village, Saroornagar Revenue Mandal, R.R Dist., T.G., vide Registered Document No. 804 of 2019, dated 25-01-2019 at SRO LB nagar, (more fully Described in the schedule of property) from its lawful owner **M. Maithri W/O M. Pentappa Aged about 56 years, Occ: Housewife, R/o H. No 18-8-444/1/125/1, Lalita Bagh, Uppuguda, Falaknuma, Hyderabad T.G.**, and that my client has paid a substantial amount as advance sale consideration to the Vendor.

SCHEDULE OF PROPERTY

NORTH	:	Plot No. 57
SOUTH	:	Plot NO 59
EAST	:	Plot No 69
WEST	:	25' wide Road

If any person(s), firms, banks or financial institutions etc., Has/ Have any right or interest or claim over the above said scheduled property shall contact the undersigned within a period of (7) days from the date of this Publication with all revelant documents, failing which it will be deemed that the said scheduled property is free from all encumbrances and my client shall proceed with sale transaction and no claims whatsoever shall be entertained thereafter.

WISDOM LAW CHAMBERS
Mahmood Khan
Advocate & Associates
#11-6-650, Red Hills,Nampally, Hyd.
Cell: 9346767912

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా, శ్రీమతి పత్లవత్ శివాని భర్త పి. తుల్జ, వయస్సు: 23 సం॥లు, వృత్తి: వ్యాపారము, నివాసము ఇం.నెం.8-8-A/3, శ్రీనగర్ కాలనీ, షాద్‌నగర్ టౌన్, ఫరూఖ్‌నగర్ మండలము, రంగారెడ్డి జిల్లా వాస్తవ్యులు స్వాధీనత క్రింద సంపాధించిన ఆస్థిని తనఖా పెట్టుకొని శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, షాద్‌నగర్ బ్రాంచ్ వారు లోను ఇవ్వడానికి నిశ్చయించినారు. కావున ఇట్టి యొక్క ఆస్థిపై ఎవరికైనా ఆరోపణలు గాని, ఆక్షేపణలుగాని ఉన్న యెడల 3 రోజులలోగా మా బ్రాంచినందు సంప్రదించగలరు. లేనిచో ఈ యొక్క ఆస్థిపై ఎలాంటి వివాదాలు లేనివిగా పరిగణించి మా క్లయింట్ ముందుకు కొనసాగుతారు.
షెడ్యూల్ ప్రాపర్టి : రంగారెడ్డి జిల్లా రిజిస్ట్రార్ వారి ఇలాక - ఫరూఖ్‌నగర్ సబ్-రిజిస్ట్రార్ గారి అధికార ప్రాంతము - రంగారెడ్డి జిల్లా, ఫరూఖ్‌నగర్ మండలము - చటాన్‌పల్లి గ్రామ శివారులో గల ప్లాటు నం.48, సర్వే నం. 717లో విక్రయించిన వైశాల్యము 130.00 చ.గ.ములు కలదు.
హద్దులు : ఉత్తరము: ప్లాటు నం.47, **దక్షిణము:** ప్లాటు నం.49, జి.గంగాధర్ రెడ్డి ప్లాటు, **తూర్పు:** 20 ఫీట్ల వెడల్పు రోడ్డు, **పడమర:** ప్లాటు నం.41.
బి.రాజశేఖర్ రాజు, అడ్వకేట్
ఇం.నెం. 12-24, నెహ్రూ కాలనీ, షాద్‌నగర్, రంగారెడ్డి జిల్లా, తెలంగాణ రాష్ట్రం.
సెల్: 9849415189

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా, శ్రీ. శ్రీమతి విస్లావత్ అంజిబాయి భర్త మాణిక్, గ్రా॥ పోటిగడ్డ తాండ, మదిర, ముజాహిద్‌పూర్, మం॥ కుల్చచర్ల, జిల్లా వికారాబాద్ వాస్తవ్యులు స్వాధీనత క్రింద సంపాధించిన ఆస్థిని తనఖా పెట్టుకొని శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, షాద్‌నగర్ బ్రాంచ్ వారు లోను ఇవ్వడానికి నిశ్చయించినారు. కావున ఇట్టి యొక్క ఆస్థిపై ఎవరికైనా ఆరోపణలు గాని, ఆక్షేపణలు గాని ఉన్న యెడల 3 రోజుల లోగా మా బ్రాంచినందు సంప్రదించగలరు. లేనిచో ఈ యొక్క ఆస్థిపై ఎలాంటి వివాదాలు లేనివిగా పరిగణించి మా క్లయింట్ ముందుకు కొనసాగుతారు.
షెడ్యూల్ ప్రాపర్టి : గ్రా॥ పోటిగడ్డతాండ, ముజాహిద్‌పూర్, మం॥ కుల్చచర్ల, జిల్లా వికారాబాద్, పాత ఇంటి నెం.2-71, 5-15/1, కొత్త ఇల్లు నం.10-23, విస్తీర్ణం 183.33 చదరపు గజముల గృహం కలదు.
హద్దులు : ఉత్తరము: బోజ్య